మాణిక్య మహల్

పాలంకి వెంకట రామచంద్రమూర్తి

మాజీ జమీందారు రాజా త్రివిక్రమరావ్ బహద్దరు వారికి గౌరు నాయుడు నమ్మినబంటు. రాణీ హేమయమ్మారావు వారికి గూడా ఆకాసాపాడు విశ్వాసపాత్రుడే. వాడానాడు సరాసరి జనానా నుండే వచ్చి, రాజావారి సమక్షంలో నిలిచి నమస్కరించి 'తమతో ఒక్క సంగతి మనవి చేద్దామని వచ్చాను ప్రభూ' అన్నాడు.

'మళ్ళీ, 'ప్రభూ' అనే అంటున్నావ్! ఏక్కరా ప్రభు వింకాను?' అన్నా రాయన.

'మా జమీందారుగారేనా ఇలా సెల విస్తోంది!' అన్నాడు నాయుడు.

'ఇంకా జమీందారేమిటి నాయుడూ? చింత చచ్చినా పులుపు ఉన్న దంటావేమిటి? జమీందారీ పోయింది గనక ఇప్పుడెవరైనా నన్ను 'రాజా బహద్దర'నీ, 'ప్రభువ'నీ పిలిస్తే వెటకారమనిపించి కంపరమెత్తి పోతోంది.'

నాయుడు ఆయనతో ఏకీభవించలేదు. 'అదేమన్నమాట దొరా? తమ కిప్పుడు మాత్రం కలిగినలోపం ఏమిటి? ఈ భవంతియే చేస్తుంది రెండు లక్షల రూపాయలు!'

'రెండు లక్షలు కాదు; లక్షా యాభై వేలు ఇస్తామంటూ ఎవరొచ్చినా అమ్మేస్తాను. ఇంకో పాతికవేలు తగ్గించమన్నా తగ్గిస్తాను.'

నాయుడు నివ్వెరపోతో, 'ఏమని సెల విచ్చారు దొరా? అమ్మెయ్యడమా? మీతాత గారు రామనారాయణంగారు స్వయంగా అజమాయిషీ చేస్తో కట్టించిన ఈ మాణిక్య మహలును అమ్మేస్తారా? దీనికేం లోపం వచ్చిందని? మరామత్తు చెయ్యడం కొంచెం అశ్రద్ధ ఐందికాని తాజమహలుని తలదన్నే భవంతికాదా దొరా ఇది?'

త్రివిక్రమరావు, 'కవిత్వం కట్టిపెట్టి విను; ఈ మహలును నువ్వు చెప్పినట్టు మరామత్తు చేయించాలంటె ఇప్పుడున్న అప్పు మరో నలభైవేలు పెరుగుతుంది.

'తమరు తలచుకుంటే అప్పు తీర్చెయ్యడం ఎంతసేపు దొరా?'

'తీర్చెయ్యాలనే నిశ్చయించుకున్నాను. ఈ మాణిక్య మహల్ని అమ్మేస్తాను. దీని వెనకాల ఉన్న ఇరవై యకరాల తోటా నివేశన స్థలలకింద విక్రయిస్తె రెండు లక్షలదాకా రావచ్చు. దానితో అప్పు తీరి పోతోంది, ఈమేడ విక్రయిస్తే వచ్చేసొమ్ము

పుచ్చుకుని ఏ హైదరాబాదో చెక్కాపోయి, ఓ నలభైవేలిచ్చి చిన్న యిల్లొకటి కొంటాను.

'ఎందుకు దొరా ఆ యిల్లు?'

'ఎందుకేమిటి? ఉండడానికే.'

'ఏనుగు వెళ్లి పిచిక గూడులో ఇమడ గలదా ప్రభూ?'

త్రివిక్రమరావుగారు నవ్వుతో, 'పూర్వపు రోజులలో ఐతే నీ స్తోత్రానికి మెచ్చుకుని నీ మెడలో ఓ ముత్యాల హారం వేసేవాణ్ణేరా నాయుడూ. కాలం మారి, నా హోదాలన్నీ హారతి కర్పూరంలా హరించి పోయాయి—పోతేంలే. పోయినది పొల్లూ, ఉన్నది గట్టీని... మిగిలిన దానిలోంచి కొంత పెట్టి ఒక చిన్న ముద్రణాలయం కొంటాను.'

'ఏం సెలవిచ్చారూ, ముద్రణాలయమా?'

ఔనురా; అచ్చాఫీసు. ప్రచురణసంస్థ ఒకటి ప్రారంభించి, మంచి పుస్తకాలను అచ్చువేయించి అమ్మకం పెడితే జీవితం గడిచిపోదూ?'

'రాణీగారు ఈమాట వింటే నామొహం తగలేస్తారు!'

'మధ్య నీ మొహం తగలెయ్యడం దేనికి?...సరేకాని ఆవిణ్ణింకా మీరు 'రాణీ గారు'నే ఉబ్బేస్తున్నారన్నమాట.'

'అదేమిటి బాబూ అలా సెలవిస్తారు? మానాలికను కోసిపారేస్తే కిందపడ్డాకకూడా అది 'రాణీగారు, రాణీగారు' అనే అంటుంది కాని—'

'చాల్లే తిపు...సమయంచూసి ఆ'రాణీ' గారికి నా ఆలోచన తెలియచెయ్యి'

రాణీ హేమాయమ్మ రావుగారు మహలు మరామత్తు విషయమే సెలవిచ్చి పంపగా ఈ సంగతిని రాజాగారికి మనవి చేద్దామని వచ్చిన నాయుడికి ఇంక మనవి చేయవలసిన దేదీలేక అతడు దొరగారివద్ద సెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

* * *

దివాణం గుమాస్తా సుందరరామయ్య భార్య మీనాక్షమ్మ రాణీహేమాయమ్మారావుగారి ఎదుటపడి, నమస్కారం పెట్టింది.

'ఏమమ్మా; బొత్తిగా కనపడ్డం మానేశావ్?' అని ప్రశ్నించింది రాణీగారు.

'ఐతే మావారు తమతో మనవి చెయ్య లేదండి?' అన్నది మీనాక్షి సవినయంగా.

'ఏమని?'

'మా రెండోపిల్లకి పెళ్లి సంబంధం నిశ్చయమైంది కదండీ? ఆ పనుల్లో మునిగి సతమతమౌతున్నాను.'

'అలాగా? సంతోషం...ఐతే, కాబోయే అల్లుడు చదువూ, వసతీ ఉన్నవాడేనా?'

'ఏదో కొంచెం ఉన్న వాళ్లేనండి.'

'బాగుంది... పెళ్ళి ఎప్పుడు?'

'ఈ పున్నమి వెళ్లిన తదియరాడేనండి. మూఢం వస్తోందని చెప్పి వ్యవధి లేకుండా పెట్టేశారు ముహూర్తం.'

'అలాగా? ఐతే పెళ్లి పనులన్నీ త్వర త్వరగా చేసేసు కోవాలి.'

'అంతా తమ దయ. పెద్దపిల్ల పెళ్లికి తమరు సాయం చేశారు. అది మేనరికం గనుక కట్నం కానుకలూ ఆట్టే లేకుండా తెమిల్చేశాం. తమరు దయచేసిన బియ్యం, కందులూ, గుమ్మడిపళ్లూ, అరటిగెలలూ వగయిరా సామగ్రి సంతర్పణకు కలి సొచ్చింది. ఇప్పుడు ఆ విషయమే మనవి చేసుకుందామని వచ్చానండి'

'నాకు తోచిన సాయమేదో చేస్తాను లెండి,'

మీనాక్షమ్మ మొహం చాటంత చేసుకుని, 'తమ సంగతి నాకు తెలుసుగా 'రాణీ హేమాయమ్మారావుగారి చేతికి ఎముక లేదని' మా వారితో నేనెప్పుడూ అంటూనే ఉంటాను. కల్పవృక్షాన్ని ఆశ్రయించుకున్న మాకు లోటేమిటి?' అని వంగి నమస్కరించి, నిష్క్రమించింది.

* * *

పదిరోజులయాక త్రివిక్రమరావ్ బహద్దరు సుందరరామయ్యను పిలిచి, 'లంక భూమిని అమ్మగా వచ్చిన పన్నెండువేలూ షావుకారు అప్పుకింద చెల్లు పెట్టించి ప్రామిసరీనోటు తీసుకొచ్చారా?' అని అడిగారు.

'పదివేలే చెల్లు పెట్టించానండి.'

'తక్కిన సొమ్ము ఏం చేశారు మరి?'

'అమ్మగారు కావాలని పుచ్చుకున్నారండి.'

త్రివిక్రమరావ్ నిట్టూరుస్తూ 'అంచేత ఆ నోటు బాపతు ఋణశేషం ఇంకా ఉన్నదన్నమాట! అది మళ్లీ వింధ్యపర్వతంలా పెరిగిపోతుంది!' అని విసుక్కున్నాడు. 'నేను చెప్పినట్లు ఆ అప్పుచీదాగా చెల్లించి రాక ఇలా చేశారేమిటి?'

సుందరరామయ్య వినయంగా, 'నేనం చెయ్యను బాబూ? రాణీగారు కావాలంటే ఇవ్వనని ఎలాగనగలను? పాతికేళ్ల నుండి మీ నౌకరీ చేస్తున్నాను. వారు ఎప్పుడు ఎంతకావాలన్నా తీసి ఇవ్వడమే కాని మరో మామూలు లేదండి మరి. తమరు కూడా ఇందుకు ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదు.'

'అది సరేనయ్యా. పరిస్థితులెలా మారి పోయాయో మీకూ తెలుసుగా?'

'చిత్తం. నేనుకూడా అమ్మగారికి ఆ సంగతి చూచాయగా సూచిస్తూనే ఉన్నానండి.'

'సూచించడం కాదు; స్పష్టంగానే చెప్పాలి' అన్నారు త్రివిక్రమరావ్ గారు.

'చిత్తం. తమరూ వారూ ఓసారి సంప్రదించుకుంటే ఏ ఇబ్బందీ ఉండదండి.' అని లౌక్యంగా సూచించి సుందరరామయ్య సెలవు తీసుకున్నాడు.

* * *

పెండ్లి పనులతో సతమతమౌతోన్న మీనాక్షమ్మ లోపలకు వస్తోన్న భర్తను చూడటంతోనే, 'ఏమండీ, పిల్ల పెళ్లి అన్న ధ్యాసేలేకుండా దివాణంలోనే కూచుంటున్నారే వెళ్లి' అంటూ నిలేసింది.

'కూచోకపోతే ఎలా? నౌకరీయా మరో హాటా? నలుగురం పనిచేసేవాళ్ళం. జమీందారుగారు ఒక్కొక్కణ్ణే మానిపించేయడం వల్ల మిగతా ముగ్గురు గుమాస్తాల పనికూడా నా నెత్తినే పడింది' అన్నాడు సుందరామయ్య.

'అదేమిటీ? ఎందుకు మానిపించేశారలా?'

'ఎందుకేమిటి? పరిస్థితులు మారి పోయాయి. వారి వ్యవహారాలు ఓగట్టెక్కేక నేనుకూడా మరోచోట నౌకరీ చూసుకోవలసిందే' అంటూ సుందరరామయ్య వసారా కేసి చూశాడు. అక్కడ సామగ్రి కనబడడంతో అతడు మెచ్చుకుంటూ.

'నేను తెస్తానని కూచోకుండా సరుకులన్నీ తెప్పించేశావన్నమాట! బియ్యంబస్తా ఏనా అది? ఔను కాని ఏకంగా అన్ని గుమ్మడికాయలు కొన్నావెందుకూ?'

'కొన్నానంటారేమిటి? రాణీగారు పంపించారు'

సుందరామయ్య ఆశ్చర్యపోతూ, 'రాణీ గారా? హేమాయమ్మారావుగారే పం?' అన్నాడు.

వారుగాక మరెవరు పంపుతారు? లంక భూములున్న జమీందార్లు గనక మనమీద అభిమానం కొద్దీ ఆలంకలలో పండిన గుమ్మడివళ్ళనుకూడా పంపేరు.'

'ఇంకా లంక లెక్కడున్నాయి మీనాక్షి?' అంటూ ఆయన నిట్టూర్చాడు. 'రాజా గారు లంకభూమి అంతా అమ్మేశారు!'

'అలాగా? ఐతే ఈ గుమ్మడి వళ్ళెక్కడివి మరి?'

'అదే నేనూ ఆలోచిస్తున్నాను.'

* * *

రాజాగారు చెప్పమన్న విషయం రాణీ గారికి మనవి చెయ్యడానికి గౌరునాయుడు ఆనాటినుంచి ఎన్నిసార్లో వెళ్లి చూశాడు కాని, వీలు చిక్కిందేకాదు. ఆశ్రితు లెవరైనా ఉండడమో లేక అతడు ఎదుట పడడంతోనే రాణిగారు ఏదో పని పురమాయించి పంపెయ్యడమో జరిగేది. దరిమిలా ఆమె మనవరాలి భారసాలకు వెళ్ళవలసొచ్చింది. సుందరరామయ్య యింట కూడా శుభకార్యం జరిగింది కాని నాయుడికి స్వామికార్యం అలాగే ఉండిపోయింది. ఆనాడెలాగైనా రాజాగారి సందేశాన్ని రాణీ గారికి అందించి తీరాలన్న నిశ్చయంతో ఆ సేవకుడు బయల్దేరేడు. కాని గౌరన్నను చూసీ చూడటంతోనే ఆమె 'నాయుడూ సుందర్రామయ్యగారికి ఇలాంటి బుద్ధి పుట్టిందేమిటి?' అన్నది.

'ఏమిటండమ్మగారూ?'

'సొమ్ము కావాలంటే 'లేదు' అనే వాడు!'

ఆ అదును చూసుకుని నాయుడు రాజాగారు చెప్పమన్నది చెప్పేసి, గుమాస్తాగారి తప్పేమీ లేదని సూచిస్తే తీరిపోను. కాని ఏ యెండ కాగొడుగు పట్టే నైజం ఆ ఖాసావానిలో తలయెత్తి రాణీగారిని సంతోషపెట్టాలన్న ధోరణిలో 'సేనుకు పెత్తనమిస్తే ఏమవుతుందండి మరి?' అంటూ గుమాస్తామీదే దెబ్బ తీశాడు!

'ఈయన కెవరిచ్చారు పెత్తనం?'

'ఎవరిస్తారు? మా దొరగారే. వారి కేసడం దేనికి లెండి. తమరుమాత్రం తొణుకు పొలుపొయ్యడం లేదూ?'

'ఏమిటి నాయుడూ నువ్వనేది? ఎవరి క్కూలు?'

'గుమాస్తాగారి మాటేమండమ్మ రూ' ఆనాడు బజారులో బియ్యం, పప్పులూ, గుమ్మడికాయలూ—సమస్తం నాచేత కొనిపించి పెళ్లికని ఆయనింటికి మోయించారు కదూ తమరు?'

ఆమె నాలిక కరుచుకుని, మీనాక్షమ్మతో అవన్నీ 'అంగడిలో కొని తెచ్చినవని చెప్పలేదు కదా నువ్వు కొంపదీసి?' అన్నది.

'నేనెందుకు చెపుతాన్లెండి. కాని 'పని కట్టుకుని అలా పంపడం ఎందుకూ?' అని మనవి చేస్తున్నానంతే.'

'ఎందుకేమిటి నాయుడూ? ఆశ్రయించుకున్న వాళ్ళకి చెయ్యకపోతే ఎలా మరి? ఇంతకీ, చేసింది చెప్పకూడదు. నువ్వెక్కడా అనకు సుమా' అన్నదామె.

అంతలో జమీందారుగారే అక్కడకు వచ్చారు. 'దొరగారు దయచేస్తున్నారు' అని చెప్పి, నాయుడు తనువచ్చిన పని నెరవేర్చకుండానె పోవలసి వచ్చింది.

త్రివిక్రమ రావ్ బహద్దరు హేమా యమ్మారావుతో, 'మనం కొన్ని సంగతులు మాట్లాడుకోవాలి' అన్నారు.

'ఏమిటవి?'

'మన దేవిడీలో ఖర్చులెక్కువై పోతు న్నాయి.'

'పదిమంది ఉన్న కుటుంబంలో ఖర్చు లుండవూ?'

'ఉండవనికాదు; జమ తగ్గినకొద్దీ ఖర్చు కూడా తగ్గాలి.'

'తగ్గించేస్తున్నాంగ?'

'నేను గుర్రాలను అమ్మేశాను. జాగీలాలను వదుల్చుకున్నాను. నౌకర్లనీ, గుమాస్తాలనూ ఒక్కొక్కరినే మానిపించేస్తున్నాను. కాని ఏం లాభం? నేను ఎంత కూడికచేసినా ఖర్చు అలాగే ఉండిపోతోంది!'

'నన్నేం చెయ్యమన్నారు చెప్పండి' అన్నది హేమాయమ్మారావుగారు.

త్రివిక్రమరావు బహద్దరు సీరియస్‌గా, 'ఆమధ్య గుమాస్తాగారి నడిగి తీసుకున్న రెండువేలూకాక మళ్లీ సొమ్ము కావాలన్నారుట దేనికి? ఏ గంగలో కలిపిందా సొమ్మంతా?' అని ప్రశ్నించారు.

ఆమె, 'అంతా' అంటున్నారు, ఎంత? రెండువేలే కదా? పెద్దబ్బాయి కొడుకు బారసాలకి వెయ్యి రూపాయలిచ్చి వజ్రపుటుంగరం చేయించి పట్టుకువెళ్ళేను జ్ఞాపకముందా?' అన్నది.

'ఇప్పుడు మనవరాలి బారసాలకుకూడా అంతా ఖర్చుపెట్టి చక్కావచ్చారన్నమాట!'

'అంతా ఎంతండీ? ఖర్చుల్ని అదుపులోకి తెచ్చుకోవాలని నాకుమాత్రం తెలియదూ? అందుకే అసలు వెళ్లడమే మానేద్దామనుకున్నాను. తీరా వెళ్లేసరికి మనవరాలికి వాళ్ళు నాపేరు పెట్టేరు.'

'పేరు పెట్టడంలో తమరు మెత్తబడి పోయారన్నమాట!'

'మెత్తబడడానికి ఏముంది? 'తమ'కేసు పెట్టేర్కు, మనవరాలికేం బహుమతి ఇచ్చా

ఓం నమః శివాయ

కం॥ హరుని నిరంతర నిరత
హాయిగా మానసిక శివుని
పూజింతున్
హిమగిరి నా వాడే
హీనను కాను హరుడే హర్షించి
దీవించున్॥

కం॥ హుంకరించడు, కడుతృప్తుడున్
హూతనాథుడు, సంభూతుడు,
సర్వోత్తముడు
హృదయేశునికి నర్పింతు
హృూమధామ పదయు హృదయ
సదానందుడున్॥

కం॥ హెద స్మిద స్వాంత స్వతంత్రుడు
హేతువేమని యడుగడు అద్భుత
ఆనందుడు
హైందవ ముఖ్య దేవుడున్
హొయ్య లెరుగడు, హింసింపడు,
హితుడు మిత్రుడెప్పుడున్॥

కం॥ హోదాలేని నిరర్థక
హౌలదారుడు శంకరు డుండ
శంకింపనేనయ్య
హంసనుగాను, ఉవిదను
హః హా నేనెంత ధన్యను,
దిగంబరుని దాసిన్॥

రచయిత్రి · శ్రీమతి సరస్వతీగిరి.

రమ్మోగారూ?' అంటే ఏం చెప్పను? తాహతుకు తగ్గట్టు చెయ్యాలికాని మొండి చెయ్యి చూపించి రావటం ఎలాగ?'

'తాహతు, తాహతు!' ఏమిటా తాహతు?' అంటూ చిరాకును ప్రదర్శించారు రావ్ బహద్దూరు.

హేమాయమ్మారావుగారు నిర్ఘాంతపోయింది.

'తమరీవేళ ఇలా మాట్లాడుతున్నారేమిటి?' అని అడిగింది. ఆయన సర్దుకుని మర్యాదగానే, 'చూడండీ, ఆ ప్రహరీగోడ గచ్చు పోవడంతోనే ఒక్కొక్క ఇటుకే ఎలా ఊడివస్తోందోమ' అన్నారు.

'నాయుడుతో చెప్పేను మరామత్తు చేయించ వలసిందిగా తమతో మనవి చేయమని.'

'నేను చెప్పదలచినదదికాదు. ఒక్కొక్క ఇటుకే ఊడిపోతే కోటగోడలా ఉన్న ఆ ప్రహరీ నామరూపాలేకుండా పోయినట్లే. మనం జాగ్రత్త పడకపోతే మన సంసారం కూడా శిథిలమై పోతుంది.'

'ఇలాంటి అవాచ్యపు మాటలు అనుకోకూడదు.'

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. యదార్థాన్ని చూడమంటే కళ్ళు మూసుకుంటే ఎలాగ?'

'నేనేం కళ్ళు మూసుకున్నాను? తమరు వీలా చెపుతే అలాగనే చేస్తాను.'

'ఈ గోడకూ మేడకూ మరామత్తు చేయించడం మన సాధ్యంకాదు. ఈ భవంతిని అమ్మేస్తే కొన్నవాళ్ళు బాగుచేయించి విలవెడతారు.'

ఆమె నిర్ఘాంతపోయింది. 'ఏమిటి తమరనేది? అమ్మేశాక ఎక్కడుందామని?'

'మరో ఊరుకుపోయి, ఉండవచ్చు.'

'జన్మభూమిని వదిలేసిపోవడమా? ... ఇదేం ఆలోచన?' అన్నట్టుగా చూసిందామె, 'తమకీ ఆలోచన ఆ గుమాస్తాగారు చెప్పేడా?'

'మధ్య ఆయనను అనడందేనికి?' మళ్ళీ సొమ్ముకావాలంటే ఇవ్వనన్నాడనా?'...... త్రివిక్రమరావు చిరాకు హెచ్చింది. 'ఖజానాలో రూపాయిలవెట్టు కాస్తోందనా తమ ఉద్దేశం? బంగారంపెట్టె బాతు ఏనాడో చచ్చిపోయిందన్న సంగతి గుర్తించడంలేదు తమరు ఇంకా!' అన్నాడాయన.

కోపంలోకూడా భార్యను మన్నించడం మరవలేదా జమీందారు. హేమాయమ్మారావుగారికది వెటకారంగానే తోచింది. ఆమె గద్గదికతో, 'ఎందుకూ తమకీ చిరాకు? ఇంతకూ నేనుచేసిన నేరమేమిటి?' అంటూ మొదటికొచ్చింది మళ్ళీ.

* * *

త్రివిక్రమరావు బహద్దరు వారు మాణిక్యమహల్ వగైరా విక్రయించి మరో చోటుకుపోయి పొదుపుగా కొత్త జీవితం ప్రారంభించాలన్న ప్రసక్తితెస్తూనే ఉన్నారు. కాని సంభాషణ ఎప్పుడూ అనుకోనివిధంగా ముగిసి ఆయనకు చిరాకూ, హేమాయమ్మారావుగారికి గద్గదికా వచ్చేవేకాని ఆయన ఆశించిన ఫలితం కనపడలేదు. కళ్లెంలేని గుర్రాలవలె ఖర్చులు పరిగెడుతూనే ఉన్నాయి.

పెళ్ళిఐ కాపురానికి వెళ్ళిన గుమాస్తాగారి రెండవ కుమార్తె చూలింతయ్యె ఏడవనెలలో పుట్టింటికివచ్చింది.

సుందరరామయ్య మీనాక్షమ్మ ఇచ్చిన కజ్జికాయను భక్షిస్తూ, 'గోపాపూర్ణం పెట్టేరు లోపల. నేతితో చేసినవిలాగ ఉన్నాయి వియ్యాలవారింటినుండి అమ్మాయి తెచ్చినవా?' అని ప్రశ్నించాడు.

మీనాక్షమ్మ, 'మన వియ్యాలవారి మొహానికి నేతి పిండివంటలు కూడానా?' అంటూ ఈసడించింది, 'మా అమ్మాయిని తీసుకోవ్వామని చెపితే హేమాయమ్మారావు గారు నూడిద పంపించారు' అని అసలు సంగతి బయటపెట్టింది.

'ఆవిడ పాపం మనలను ఎప్పుడూ మరిచిపోటం లేదు' అన్నాడు సుందరరామయ్య,

'మనల్నేమిటి? ఎవర్నీ మరచిపోరు రాణీగారు.'

* * *

మరికొన్ని నెలలు గడిచాయి. త్రివిక్రమరావు బహద్దూరొకనాడు ఒక ఉత్తరాన్ని చేత పట్టుకుని లోపలకు వచ్చారు.

'ఎక్కణ్ణుంచండీ జాబు?' అని అడిగేరు హేమాయమ్మారావుగారు.

'వియ్యాలవారు రాయించారు. సపరివారంగా రామేశ్వరయాత్రకు వెళుతున్నారుట. దారిలో ఎల్లుండి ఉదయానికి రైల్లో దిగి మన యింటికి వేంచేస్తున్నారు.'

ఆమె, 'బాగుంది; రాక రాక ఇన్నాళ్ళకు వస్తున్నారు.' అన్నది.

'వారంతా సిబ్బందితో దిగుతున్నారంటే తమకు సంతోషంగానే ఉన్నదన్నమాట!' అన్నారు మాజీ జమీందారు.

ఆమె నిర్ఘాంతపోతో 'అదేమిటి అలా అంటున్నారు. తమకు మాత్రం ఆనందం



'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము.— సం॥

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిసరు



ప్రపంచప్రఖ్యాతిగల, శక్తి వంతమయిన 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ 'టెలి-నేష నల్' ఇంగ్లీష్ మాడల్ ట్రాన్సిస్టర్ గ్యారంటీతో సహా నెలకు రు. 5 లు వంతున చెల్లించి పొందండి. ధర: రు. 165. ప్రతి పట్టణమునకు, గ్రామము నకు పంపబడగలదు.

LITZ AGENCIES (WAP)
P. B 1267. DELHI—6.

లలితా
మోడల్ టెస్టు పేపర్లు
(జవాబులతో)
7. 10 వ తరగతులకు
అన్ని సబ్జక్టులలో
1, 2 పేపర్లు విడివిడిగా
లలితా అండ్ కో.,
ఎడ్యుకేషనల్ పబ్లిషర్స్,
ఏలూరు (ఫోన్: 457) ప.గో.జిల్లా.
బ్రాంచీలు:— తెనాలి— నిజామాబాదు— హైదరాబాదు—20 (ఫోన్: 33164)

ఫోల్డింగ్ ఫిఫ్టీ షాట్ పిస్టల్

(లైసెన్సు అక్కరలేదు)

రష్యన్ మాడల్ పిస్టల్. దొంగలు & క్రూర మృగములనుండి



మిమ్మల్ని రక్షించుకోవచ్చును. డ్రామా,సర్కస్ ఆటగాళ్లకు కూడా చాలా ఉపయోగపడును. 100 షాట్స్ ఉచితం. వెల : రు. 12.50 పోస్టేజి రు. 2.50 డీలక్స్ (Sup) రు. 20 పోస్టేజి రు. 3. బెల్టు(Sup)తో క్రోం లెదర్ కేసు రు. 8. ఎక్స్ట్రా షాట్స్ ఎందకి రు. 2.

STAR TRADING CO.
Chhapeti, Aligarh (U.P.)

మాణిక్యమహల్

కాదూ?' అన్నది.

'పూర్వపు రోజులలో ఐతే నాకూ సంతోషమే. కాని సపరివారంగా వస్తోన్న ఆ విశ్వామిత్ర మహారాజును విందులతో తృప్తి పరచడానికిప్పుడు నా వద్ద కామ ధేనువు వట్టిపోయింది!'

'ఏమిటి తమరనేది?' అన్నదామె.

'వినండి. మనం కూడా ఏ క్షేత్రానికో వెడదాం. ఈ సాయంత్రమే బయల్దేరుతే సరిపోతుంది. ఆవలెల్లుండి సుందరామయ్య రైలుస్టేషనుకు వెళ్ళి, వియ్యాలవారు సామాన్లను ప్లాట్‌ఫారం మీదకు దించకుండానే మనం ఉభయులం కూడా ఊళ్లో లేమని'ని చెప్పేస్తాడు — అంతకన్నా మెరుగైన ఆలోచన కూడా తట్టుతోంది. ఆవలెల్లుండి దాకా ఆగడం కాకుండా, ఇప్పుడే ఓ టెలిగ్రాం ఇప్పిస్తే తీరిపోతుంది ఊళ్లోలేమని. మనం ఎక్కడికీ కదలనే అక్కర్లేదు. కేవలం అబద్ధమాడినట్లవుతుందని తోస్తే దగ్గరగా ఉన్న అన్నవరమో, సింహాచలమో చూచి రావచ్చు.' అన్నాడాయన.

ఆమె పెదవి విరుస్తూ, 'ఏమాలోచనండీ ఇది? ఇంత బ్రతుకూ బ్రతికి చివరకు ఇదా మర్యాద?' అన్నది.

'మర్యాద కాదని తెలుసు. కాని వారిని ఇంటిమీదకు రప్పించుకుని మన బండారం బయటపెట్టుకునే కన్న ఇది నయం కాదూ?' అన్నారాయన.

ఆమెకు నచ్చలేదు. 'మనకు వచ్చిన లోపమేమిటండీ?' అనేసిందామె.

అనుకున్ననాటికి వియ్యాలవారు దిగేరు. త్రివిక్రమరావు బహద్దరు సుందరరామయ్య, గౌరునాయుళ్లతో స్టేషనుకు వెళ్లి స్వాగతమిచ్చారు. ఆయన అంతకు పూర్వం పనిలో నుండి మానిపించేసిన నౌకర్లనందరినీ హేమాయమ్మారావుగారు కబురుచేసి రప్పించింది. మాణిక్య మహలు పూర్వ వైభవంతో ఒక్కసారి వెలిగింది మళ్లీ. హేమాయమ్మారావుగారు వియ్యాలవారిని వెడతామన్నరోజున వెళ్లనిచ్చింది కాదు. 'రాక రాక దయచేశారు! ఇదేం వరాయిచోటు కదా కదా' అంటూ పట్టుపట్టి ఆపేసింది. వియ్యాలవారికే కాక వారితో వచ్చిన కాపాలకు కూడా కొత్త బట్టలు పెట్టి పంపితే కాని ఆమెకు తృప్తిగా లేదు.

వియ్యాలవారు వెళ్లాక సుందరామయ్య, 'ఏం నాయుడూ, చీటికీ మాటికీ పచ్చనోట్లు తెచ్చి మార్చేవాడివి; ఇంత సొమ్మొక్కడిది?' అని ప్రశ్నించాడు.

'లోని గుట్టు పెరుమాళ్ల కెరుక' అన్న సామ్యం ఎరుగవు గనకనా?' అన్నాడు నాయుడు సగర్వంగా.

'అమ్మగారు జవహరీలోంచి తీసి ఇచ్చి అమ్మెయ్యమన్నారేవిటి కొంపతీసి?' అన్నాడు సుందరామయ్య.

'మెల్లిగా మాట్లాడవయ్యా. నగ అమ్మేనని తెలిస్తే దొరగారు నా బుర్ర తీయించేస్తారు!'

'ఆమాత్రం ఆయన ఊహించుకోలేరనా, నాయుడూ?...అసలు దొరగారేమన్నారో తెలుసా?'

'చెప్పండి.'

'ఏ ఈతగాడూ కూడా మునిగిపోతున్న వాళ్ల సహకారం లేకపోతే వాళ్లను రక్షించలేడు సరికదా, వాళ్ల చేతగానితనం వల్ల తను కూడా మునిగిపోతాడు!' అన్నారు.'

'నిజమే. దొరగారు కోరినట్లు అమ్మగారు ఆదా చెయ్యలేక పోతున్నారు. తిట్టే నోరూ, తిరిగే కాలూ' అలాగే 'పెట్టే చెయ్యి' కూడా ఊరుకోలేదు మరి.' అన్నాడు నాయుడు.

* * *

కవులమనీ పండితులమనీ, ఉద్గ్రంథ పద్ధులమనీ ఘనాపాఠీలమనీ చెప్పుకుంటూ రాజాగారి ధర్మనానికి వచ్చిన వారిని సుందరామయ్యే పంపివేస్తూండే వాడు, పెరటిగుమ్మాన వెళ్లి హేమాయమ్మారావుగారిని చూసినవారికి మాత్రం తృణమో, పణమో ముడుతూనే ఉండేది.

ఒకనాడు పుస్తకం ఒకటి పోస్టులో బంగీగా వచ్చింది. అమ్మగారికని తెలియక నాయుడు పార్సిలు విప్పి గ్రంథాన్ని త్రివిక్రమరావుబహద్దరు బల్లమీద పెట్టేడు. ఆయన యధాలాభంగా అట్ట తెరిచి చూసేసరికి శ్రీ శ్రీ శ్రీ రాణీ హేమాయమ్మారావు వారికి కృతిని సమ

ర్పించినట్లుగా ఉంది. ఆమె గ్రంథాన్ని అచ్చువేయించుకోడానికిచ్చిన భూరివిరాళం పీఠికలో పేర్కొనబడింది.

కోవెలముందు కోనేటికి సోపానాలు నిర్మించారు. గచ్చుమెట్లకైన సొమ్ము రాణీగారినుండియే లభించిందన్న సంగతి కూడా రాజాగారి చెవినిపడింది.

మళ్లీ ఓసారి చెప్పిచూద్దామని ఆయన ఒకనాడామెతో, 'సీతా సావిత్రీ, చంద్రమతి దమయంతి — వీరి చరిత్రలన్నీ తమకు తెలుసుకదా' అన్నారు.

'ఇప్పుడు వాళ్ల ప్రసక్తి ఎందు కొచ్చింది?'

'వాళ్ల కథలన్నీ వినడమేకాని వారిలో ఒక్కర్నీ అనుసరించలేకపోయారు తమరు?'

'తమ మాటలేమిటో అర్థం కావటం లేదు నాకు.'

'పట్టాభిషేకానికి సిద్ధమైయున్న సీతా దేవి పరిస్థితి మారిందని తెలియడంతోనే పట్టుచీరలు వదిలి నారబట్టలతో బయ ల్దేరింది. తమరుమాత్రం నాసలహా చెవిని పెట్టేరు కాదు. ఈ పూవులమ్మిన చోటు వదలి బైటపడదామంటే నచ్చింది కాదు తమకి.' అన్నారాయన.

ఆమె ఏం సమాధానమిచ్చేదో కాని అంతలో నాయుడు ఒక కుండ పెడతను పట్టుకుని ఆఫీసు హాలువైపుకు పోతో కనపడ్డాడు.

'అదేమిటి నాయుడూ?'

'తారు దొరా. గుమాస్తాగారు రాసు కుంటోంటే పైదూలంనుండి చెదపురు గుంపు తుట్టవచ్చి చిట్టామీదపడిందండి ఆ దూలానికి పట్టిద్దామని పట్టుకెళ్తు తున్నాను' అన్నాడు నాయుడు.

'ఆకాశం విరిగిపడుతోంటే చాతకపక్షులు ఆపగలవా నాయుడూ? ఈతారుతో ఆచెద పనిలేదనా ఉద్దేశం? నేను అప్పులనుండి విముక్తి పొందడం ఎలా అసాధ్యమో ఆ దూలాలు చెదను వదల్చుకోడంకూడా—'

హేమనాయమ్మారావుగారు వింటూ ఊరు కుంటే తీరిపోను. కాని ఆమె, 'మరామత్తు చేయించండి అంటే చేయించారు కాదు' అన్నది.

యనకు ఒడలు తెలియనంతగా కోపం వచ్చింది. అదివరలో ఎన్నడూ సంబోధిం చని విధంగా, 'ఛీ, మూర్ఖురాలా! మహాలు మరామత్తు అంటూనే అందరికీ తలకో కటుకాపీకి పంచి పెడుతున్నావా?' అన్నా

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

ఎంత బిరుసైన కేశములనైనా మెత్తగా చేస్తుంది— వాటిని రోజంతా దువ్వినవి దువ్వినట్లు ఉంచుతుంది!

ఒత్తుగా, అందమైన కేశములు...
ఆరోగ్యమైన, సువాసనగల కేశములు—
రోజంతా దువ్వినవి దువ్వినట్లుగా ఉంటాయి
స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
ధర్మమా అని
3 సైజుల సీసాలలో లభిస్తోంది.

తాయన మరుక్షణంలో.

నౌకరు ఎదురుగా ఉన్నాడన్న సంగతి గుర్తుకొచ్చి, 'ఇంత అసభ్యంగా ప్రవర్తించానేంటి?' అన్న దిగులుతో అచ్చట నుంచి వెళ్ళిపోయారు

ఆయన ఆఫీసు గదిని ప్రవేశించే సరికి సుందరామయ్య టెలిఫోన్‌లో మాట్లాడుతున్నాడు. రిసీవరు పెట్టేశాక, 'ఎవరండీ?' అని ప్రశ్నించారాయన,

మార్వాడీ జీవన్‌లాల్ వద్ద నుంచి రాణీగారు సొమ్ము తెప్పించారుటండి చెల్లు పెట్టించమంటున్నాడు.' అన్నాడు సుందరామయ్య

'శభాష్, ఉన్న అప్పులు చాలక వారు కూడా నాపేరట ఋణాలు చేస్తున్నారన్న మాట! అహ్హహ్హా! చెడిన కాపురానికి ముప్పేమిటి గనక? వెయ్యనిండి పోనుగాని సుందరామయ్యగారూ, మీకు ఎన్ని నెలల జీతం బకాయిపడింది?' అన్నారాయన.

'ఇప్పుడా ప్రసక్తి దేనికిలెండి'

అంతలో నాయుడక్కడకు రావడం జరిగి ఆయన, 'గౌరన్నా, నీ బాకీ కూడా ఎంతో చెప్పు' అన్నారు

'ఇన్నాళ్ళూ తమ ఉప్పు తిని బతికేమ. నాకు బాకీ యేమిటి దొరా? ఎన్ని జన్మలైనా తమ ఋణం తీర్చుకోగలనా ప్రభూ?' అన్నాడు నాయుడు.

'ఇంకా 'ప్రభూ' అంటూనే వున్నావురా మవ్వు? ఎండి మోడై, పిట్టలెగిరిపోయిన చెట్టులా వున్న నన్ను పట్టలాగ ఇంకా మీరిద్దరూ అంటిపెట్టుకునే ఉన్నారు .. మాతోబాటు మీరు కూడా నాశనమైపోక వెళ్ళి మరోచోట నౌకరీ చూసుకోండి ... సుందరామయ్యగారూ, మొన్న ఫర్నిచరు కొంటానని వచ్చిన వాడితో, మరీ తక్కువకడిగేడని బేరం కుదరక, పొమ్మన్నాను వాడికి కబురుచేసి ఎంత ఇస్తే అంతే పుచ్చుకుని ఆ సొమ్ములోంచి మీ జీతం బకాయిలు చెల్లుపెట్టుకోండి' .. అన్నారాయన

* * *

లారీలలో ఫర్నిచరు తీసుకుపోవడంతో మాణిక్యమహలు అలంకారాలు తీసివేసిన ముసలి ముత్తయిదువలా కనపడింది.

దరిమిలా మూడునాళ్ళపాటు తెరిపి లేకుండా వర్షం కురిసింది ప్రహరీలో దక్షిణభాగం కూలిపోయి మెరక నీరంతా యేరై వచ్చి మహలును కోనేటి నడుమ మండపంలా మార్చివేసింది గౌరునాయుడి తాయనమ్మ తన యెనభై యేళ్ళ జీవితంలో కోటలో అంతగా నీరు నిలవడం ఎన్నడూ చూడలేదంది.

వాళ్ళవ రోజు ఉదయానికి కొంత నీరు తియ్యడంతో సింహద్వారం వరకూగల మెరకరోడ్డుమాత్రం, యేటిలో సగం మునిగి ఉన్న మొసలి వీపులాగ పైకి కనపడుతోంది.

'ఈవరదకు ఎక్కడెక్కడి పాములూ జంతువులూ కొట్టుకొస్తున్నాయండి నీరు తీసి తేమపోయేవరకూ మరెక్కడికైనా మారడం మంచిదేమోనంది' అని సూచించాడు సుందరామయ్య.

'ఇక్కడినుండి ఏకంగానే మారిపోవాలని ఏనాడో అనుకున్నామ' అన్నారు త్రివిక్రమరావుగారు

ఆయన కోటగుమ్మంవైపు యాథాలాపంగ చూసి, 'వాళ్ళంతా ఎవరు?' అన్నారు.

ఆ గుంపులో ముందున్నవాడు మార్వాడీ జీవన్‌లాల్ అని ఆయనే గుర్తుపట్టేరు తక్కిన వాళ్ళెవరో కూడా గ్రహించి, 'కుళ్ళిపోతోన్న శవాన్ని పసికట్టేస్తున్నాయి రాబందులు!' అన్నారు

'ఫర్నిచరును చీకటిపడ్డాక తీసుకువెళ్ళండి' అంటే ఆ లారీవాళ్ళు వినిపించుకున్నారుకాదు దొరా' అన్నాడు నాయుడు.

'లారీలలోపోతోన్న సామాను మొత్తంతో అనుమానం కలిగి, మిగిలిందేదో దక్కించుకుందామని వస్తున్నట్టున్నారు షాపుకార్లంతా నేను అనుకున్నట్లు జరిపి ఉంటే పైసలతోసహా అప్పులన్నీ వీళ్ళచేత చెల్లుపెట్టించడమేకాకుండా, మిగిలిన సొమ్ముతో మాకు లోటులేకుండా కాలక్షేపం—

ఆ క్షణంలో కొండవిరిగి పడ్డంత చప్పుడై ఆయన వెనక్కి తిరిగేరు. రాళ్ళూ పెంకులూ జరజరా జారుతూ కనబడ్డాయి 'అమ్మగారు లోన ఉండిపోయినట్టున్నారు!' అంటూ అదుర్దాగా అరిచాడు నాయుడు త్రివిక్రమరావుగారు అంతఃపురంలోకి బాణంలా పరుగెత్తివెళ్ళేరు. ఆయనను రానిచ్చి పైకప్పు కూడా కూలి పడిపోయింది. మహాలు సమాధిగా మారిపోయింది! ●

ఈనెల 4వ తేదీన ప్రధానమంత్రి తిరుపతివెళ్ళి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించారు. తీర్థాన్ని అందుకుంటున్న శ్రీమతి గాంధిని చిత్రంలో చూడవచ్చు.